జాతీయస్థాయి కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలకు బానోత్ విష్ణు

ఇందల్వాయి, జనవరి 5 : ఇందల్వాయి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బానోత్ విష్ణు జాతీయస్థాయి అండర్-17 కబడ్డీ చాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు కామారెడ్డిలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో 44 బాలుర జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. బానోత్ విష్ణు ఎంపికపై సర్పంచ్ పాశం నర్సింహులు, సత్తెమ్మ, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మోహన్, ఉపసర్పంచ్ లింగంపల్లి రాజేందర్, గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు, హాస్టల్ వార్డెన్ దేవేందర్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఇందల్వాయి, జనవరి 5 : రాజస్థాన్‌లోని బికినీర్‌లో ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే 67వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడాకారులు బిందు, సుహానశ్రీ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోదావరి తెలిపారు. నిర్మల్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోవూరి సంగీతారావు, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగామోహన్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ దీప్తీవాణి, జూనియర్ వైస్ప్రిన్సిపాల్ వనిత, వ్యాయామ ఉపాధ్యాయులు నల్లూరి లత, మౌనిక పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలం మిట్టాపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని గంగాజమున జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సుశీల్‌కుమార్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో గంగాజమున పాల్గొని బంగారు పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారిణి

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 5 : 69వ జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారిణి కె. మానస ఎంపికైనట్లు బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంకుమార్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్ గ్రౌండ్స్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున మానస ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఆమెకు బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా అధ్యక్షుడు మానస గణేశ్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సలహాదారులు హన్మంత్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్‌రెడ్డి, మల్లేశ్ గౌడ్ అభినందనలు తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లిలో అక్షింతలను అందజేస్తున్న గ్రామస్తులు

కందకుర్తిలో అయోధ్య అక్షింతలను శోభయాత్రలో మహిళలు, గ్రామస్తులు

ధర్పల్లి/ నిజామాబాద్ రూరల్/ రుద్రూర్/ జనవరి 5 : అయోధ్య రాముడి పూజిత అక్షింతలను జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ధర్పల్లి మండలంలోని సీతాయిపేట్‌లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబసభ్యులపై చల్లాలని సూచించారు. నగరశివారులోని గంగస్థాన్ ఫేస్-2లో శ్రీరామ మహిళా భక్తులు మంగళహారతులతో ఇంటింటికీ పంపిణీ చేశారు. రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లి, సులేమాన్ నగర్‌లో అక్షింతలను యువకులు ఇంటింటికీ పంపిణీ చేశారు. చిక్కడ్‌పల్లి వీడీసీ అధ్యక్షుడు కుర్మ రాజు, అశోక్, రాజయ్య, ముచ్కూరి అశోక్, సాయన్న పాల్గొన్నారు.

22న 'ఇంటింటా దీపావళి' జరుపుకోవాలి

నిజామాబాద్ కల్చరల్, జనవరి 5 : అయోధ్యలో ఈ నెల 22న రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా సాయంత్రం ఇంటింటా దీపావళి జరుపుకోవాలని తెలంగాణ ప్రాంత శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ కన్వీనర్ ఘనపురం రాజేశ్వర్‌రెడ్డి కోరారు. నగరంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి హిందువూ తమ ఇంటి ఎదుట 5 దీపాలను వెలిగించాలని కోరారు.

ఎమ్మెల్యేకు అక్షింతలు అందజేత

ఆర్మూర్‌టౌన్, జనవరి5: శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అంకాపూర్‌లో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులకు వారి స్వగృహంలో రాములోరి అక్షింతలను అందజేశారు. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర

బోధన్/రెంజల్/నందిపేట్/ఏర్గట్ల, జనవరి 5: బోధన్ పట్టణంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో శోభాయాత్రను నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం ఇంటింటికీ తిరుగుతూ అయోధ్య అంక్షితలను అందజేశారు.

రెంజల్ మండలంలోని కందకుర్తి, సాటాపూర్ గ్రామాల్లో అయోధ్య పూజిత అంక్షితలతో శోభాయాత్ర నిర్వహించారు. కందకుర్తిలోని రామాలయంలో పూజలు, హారతి నిర్వహించారు.

బోధన్ అనంత లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వద్ద..

నందిపేట్ మండల కేంద్రంలో అయోధ్య పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. బీఎస్పీ, భజరంగ్‌దళ్, హిందూ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఆయా వాడల్లో ఇంటింటికీ తిరుగుతూ అయోధ్య పూజిత అక్షింతలను అందించారు.

ఏర్గట్ల, జనవరి 5: మండల కేంద్రంలో గ్రామ యువకులు ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విఠల్, పిట్ల నరేశ్, కమాని గణేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో ఒకరి హత్య

నిజామాబాద్ క్రైం, జనవరి 5 : నిజామాబాద్ రూరల్ పరిధిలోని మల్లారం అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తిని గొంతు కోసి హత్యచేశారు. సమాచారం అందుకున్న అదనపు డీసీపీ జయరాం, సౌత్ రూరల్ సీఐ వెంకటనారాయణతోపాటు రూరల్ ఎస్సై మహేశ్.. ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని శుక్రవారం పరిశీలించారు. మృతుడి కుడి చేతిపై ఉన్న గాయత్రి అనే పచ్చబొట్టు ఆధారంగా నాగారం పరిధిలోని ఇంద్రాపూర్ ప్రాంతానికి చెందిన గరుధాకర్ సయ్యాజి (30)గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. దుండగులు పదునైన ఆయుధంతో గొంతు కోసి హత్య చేసినట్లు వెల్లడించారు. ఘటనాస్థలం వద్ద మద్యం సీసాలు ఉన్నాయని, ముగ్గురు లేదా నలుగురు కలిసి మద్యం తాగిన అనంతరం హత్య చేసినట్లు భావిస్తున్నామని, ఈ ఘటన రెండు రోజుల క్రితం జరిగి ఉండవచ్చని తెలిపారు. డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలను పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు రూరల్ ఎస్సై మహేశ్ తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో ఇద్దరు బాలురు గుర్తింపు

- **చైల్డ్‌వెల్ఫేర్ అధికారులకు అప్పగింత**

బాలురను చూపుతున్న రైల్వే పోలీసులు, అధికారులు

నిజామాబాద్ క్రైం, జనవరి 5 : నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఇద్దరు బాలురు (10, 8 సంవత్సరాలు) అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో రైల్వే పోలీసులు గుర్తించి చేరదీశారు. సికింద్రాబాద్-కాచిగూడ ఇంటర్‌సిటీ ట్రైన్ ఎక్కిన ఇద్దరు బాలురు నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో దిగి ప్లాట్‌ఫాంపై తిరుగుతుండగా గమనించినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన వారమని పిల్లలు తెలిపారని, తమ కుటుంబ సభ్యుల వివరాలు తెలపకపోవడంతో ఆపరేషన్ స్మైల్ - 10లో వారిని చైల్డ్‌వెల్ఫేర్ అధికారులకు అప్పగించినట్లు వెల్లడించారు. ఫొటో ఆధారంగా పిల్లల సంబంధీకులు 87126 58591 నంబర్‌కు ఫోన్ చేయాలని రైల్వే ఎస్సై సూచించారు.

8న ఉపన్యాస పోటీలు

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 5 : నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుభాష్‌నగర్‌లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 'నా భారతం వికసిత భారతం 2047 నాటికి' అంశంపై ఉపన్యసించాలని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వారు ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వివరాలను 9100435410 వాట్సాప్ నంబర్‌కు పంపి, పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

మోస్రాలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి రమేశ్

ఇందల్వాయి/ మోస్రా (చందూర్)/ నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. జిల్లాకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మోస్రా మండలకేంద్రంలో అధికారులు దరఖాస్తులను శుక్రవారం స్వీకరించారు. మండలంలో 70 శాతం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని ప్రత్యేకాధికారి రమేశ్ తెలిపారు. తహసీల్దార్ సాయిలు, ఎంపీడీవో భారతి పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్‌లో గ్రామసభ నిర్వహించారు. సభకు డీఆర్డీవో చందర్‌నాయక్, ఎంపీడీవో గోపీబాబు, పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్ హాజరై మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం 250 గజాల స్థలంలో ఇంటిని నిర్మించి ఇస్తుందని తెలిపారు. ఘన్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు దరఖాస్తు చేసుకున్నారు.

జిల్లాకేంద్రంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ పర్యటించారు. నగరంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన పొడిగింపుపై సీఎంతో చర్చిస్తామని తెలిపారు.

దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, సిబ్బంది

నేటితో ముగియనున్న గడువు

ముప్కాల్, జనవరి 5: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దరఖాస్తులను మండల ప్రత్యేకాధికారి ఏడీ శ్రీనివాస్ పరిశీలించారు. దరకాస్తుల స్వీకరణ శనివారం ముగుస్తుందని ఆయన తెలిపారు.

దరఖాస్తులు అందజేయాలి

బోధన్, జనవరి 5: ప్రజాపాలన దరఖాస్తులను శనివారం(నేడు) సాయంత్రంలోగా సమర్పించాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి, కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ ఒక ప్రకటనలో కోరారు.

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమ ధ్రువీకరణ పత్రాలతో జేఏసీ నాయకులు

మోర్తాడ్, జనవరి 5: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో పాల్గొన్న కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మోర్తాడ్ జేఏసీ కన్వీనర్ ముత్తెన్న, కోకన్వీనర్ మల్లూరి రాజారాం కోరారు. మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం వారు నిరసన తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జీవనభృతి కల్పించాలని, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దశరత్, నర్సయ్య, జాంభవ, మామిడి గంగాధర్ పాల్గొన్నారు.

హోంగార్డు ముక్తార్ హుస్సేన్‌ను సన్మాస్తున్న సీపీ కల్మేశ్వర్ సింగనేవార్

హోంగార్డుకు సీపీ సన్మానం

శక్కర్‌నగర్, జనవరి 5: బోధన్ పట్టణంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ముక్తార్ హుస్సేన్‌ను శుక్రవారం నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ సింగనేవార్ జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో సన్మానించారు. పలు కేసుల్లో 2013 నుంచి 2023 వరకు అందించిన సేవలకు గాను సన్మానించారు.

అలరించిన 'వలసజీవి' కవిత

- **రాంచీలో కవిసమ్మేళనంలో పాల్గొన్న 'మల్లిగోడ'**

కవిసమ్మేళనంలో పాల్గొన్న మల్లెగోడ గంగాప్రసాద్

నిజామాబాద్ కల్చరల్, జనవరి 5 : జాతీయకవిగా గుర్తింపు పొందిన నగరంలోని అర్సపల్లికి చెందిన డాక్టర్ మల్లెగోడ గంగాప్రసాద్.. జార్ఖండ్ రాజధాని రాంచీలో శుక్రవారం నిర్వహించిన ఆకాశవాణి సర్వ భాష జాతీయ కవిసమ్మేళనంలో పాల్గొన్నారు. ప్రేమ, ఆత్మీయత, అనుబంధాలు, కుటుంబం తదితర అంశాల సమాహారంగా 'వలసజీవి' కవితను వినిపించి ఆకట్టుకున్నారు. 29 రాష్ట్రాల నుంచి కవులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 1996లో గిరిరాజ్ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు సూర్యప్రకాశ్ పాల్గొనగా.. 28 సంవత్సరాల తర్వాత మల్లెగోడకు ఈ అవకాశం లభించింది.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

శక్కర్‌నగర్, జనవరి 5: హమాలీల సమస్యల పరిష్కారానికి హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కృషిచేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటి సామ్రాజ్యం సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆ సంఘం కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడారు.

హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గం

తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీని బోధన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నెగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పటేల్ హనుమంతు, కొమన్‌పల్లి రాములు, ప్రధాన కార్యదర్శిగా నాగుల దేవేందర్, కార్యదర్శులుగా నాగనాథ్ (కల్దుర్కి), లాలయ్య (కుమ్మన్‌పల్లి), కోశాధికారులుగా అద్దంకి రమేశ్, తోపారం పోశెట్టి, కార్యవర్గ సభ్యులుగా జి.నాగేశ్ (రాంపూర్), గంగాధర్, బి.ప్రశాంత్, బండారి శేఖర్‌ను ఎన్నుకున్నారు.

17లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

రెంజల్, జనవరి 5: ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ ఆదేశించారు. శుక్రవారం రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన అభయహస్తం డాటా ఎంట్రీ నమోదు తీరును ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ రాంచందర్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డాటా ఎంట్రీపై శిక్షణ

వేల్పూర్/ఆర్మూర్, జనవరి 5: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుకు నియోజకవర్గంలోని 8 మండలాల సిబ్బందికి వేల్పూర్ మండలంలోని రైతు వేదికలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ నోడల్ ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈవో గోవింద్ ప్రారంభించి మాట్లాడారు. డాటా ఎలా ఎంట్రీ చేయాలో ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు వివిధ వ్యవస్థల్లో పని చేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు శిక్షణలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో శిక్షణ పొందిన ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ శివాజీ డాటా ఎంట్రీ నమోదుపై శిక్షణ ఇచ్చారు. ఆర్మూర్ నియోజకవర్గంలో వివిధ మండలాల ఆపరేటర్లకు ఆర్మూర్ పట్టణంలోని రైతు వేదిక భవనంలో శిక్షణ ఇచ్చామని ఆర్డీవో వినోద్ కుమార్ తెలిపారు.

డాటా ఎంట్రీ ప్రారంభం

రెంజల్, జనవరి 4: ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తులను రెండు షిఫ్టుల్లో డాటా ఎంట్రీ చేసేందుకు 24 మందిని నియమించామని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★కొట్టల రాజశేఖర్ S/o. రాజేశ్వర్, ఇ.నెం.4-63, ఫత్తెపూర్, ఆర్మూర్, జి॥నిజామాబాద్ నా పాస్‌పోర్ట్ నెం. F5361140 బైక్ పై ఆర్మూర్‌కు వెళ్ళుచుండగా పోయినది. దొరికినవారు Pls. Call 99486 23026 NTZ-318892

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024. NT-319407-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

రెంజల్, జనవరి 5: మండలంలోని వీరన్నగుట్ట తండా గ్రామానికి చెందిన రత్నావర్ కృష్ణ (39) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఉదయ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఎస్సై కథనం.. కృష్ణకు ఆయన భార్య నంద మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. గురువారం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో కృష్ణ భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య నంద ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒకరి మృతి

మోర్తాడ్, జనవరి 5: తిమ్మాపూర్‌కు చెందిన పిట్ల మల్లేశ్(35) ప్రమాదవశాత్తు నీటికాలువలో పడి మృతిచెందినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. మోర్తాడ్ నుంచి తిమ్మాపూర్‌కు శుక్రవారం బైక్‌పై వెళ్తున్నాడు. అజాగ్రత్తగా బైక్‌ను నడపడంతో సబ్‌స్టేషన్ సమీపంలో ఉన్న కాలువలో పడి మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మొరం టిప్పర్ల పట్టివేత

నవీపేట, జనవరి 5: అనుమతులు లేకుండా కోస్లీ శివారులో మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను శుక్రవారం పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. తహసీల్దార్ ధన్వల్ ఫిర్యాదు మేరకు మొరం టిప్పర్లను పట్టుకున్నట్లు చెప్పారు. అక్రమంగా మొరం తరలిస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులకు సమాచారం అందించామని తహసీల్దార్ చెప్పారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

బాల్కొండ, జనవరి 5: మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. జ్వరం, రక్తహీనత తదితర పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో హాస్టల్ ఇన్‌చార్జి వాణి, ఆరోగ్య సిబ్బంది రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన

మోర్తాడ్, జనవరి 5: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అయ్యప్ప విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాలు రెండోరోజు శుక్రవారం కొనసాగాయి. గణపతి పూజ, హోమం నిర్వహించారు. వేదపండితులు గంగాప్రసాద్ దీక్షిత్, చంద్రశేఖర్‌శర్మ, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

10న పెన్షన్ అదాలత్

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 5 : పెన్షనర్ల సమస్యలను పరిష్కరిచేందుకు ఈనెల 10వ తేదీన పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రీజినల్ పీఎఫ్ కమిషనర్-1 గణేశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 11.40 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ఫిర్యాదుదారులు webex వెబ్ సైట్‌లో మీటింగ్ నంబర్ 26446311400, పాస్వర్డ్ enf1234 నమోదు చేసి కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

ఖలీల్‌వాడి, జనవరి 5 : నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో మేఘన దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు రత్నాదిత్య, అనూష, కవిత, నిఖిత, అరవింద్, సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్‌ప్రిన్సిపాల్ రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి ఆర్థిక సాయం

సిరికొండ/ ఇందల్వాయి, జనవరి 5 : సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కలిగోట నర్సారెడ్డి రూ.10వేల నగదుతోపాటు 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు.

ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లికి చెందిన మహ్మద్ ముస్తాక్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి రూ. 10 వేల ఆర్థిక సాయంతోపాటు 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సయ్యాజి, ఆరెకటిక సంఘం ఇందల్వాయి మండల అధ్యక్షుడు గోపీరెడ్డి ఈర్వన్న, శ్రీనివాస్, సెట్టి మల్లేశ్, అబ్దుల్ అజీజ్, చాంద్ పాషా, యుగందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మొటాటిరెడ్డి సంఘ సభ్యులు

కమ్మర్‌పల్లి, బాల్కొండ/ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/నవీపేట, మోపాల్ (ఖలీల్‌వాడి)/ నిజామాబాద్ కల్చరల్/ రుద్రూర్/ జక్రాన్‌పల్లి, జనవరి 5 : కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం యశోబుద్ధ ఫౌండేషన్ బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బాల్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సొసైటీ వైర్మన్ సూరజ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసాద్ చౌహాన్ చేతుల మీదుగా బ్రహ్మకుమారీస్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈడి